*యేసు మరణించుటకు హేతువేమనగా :*

# 1

## దేవుని ఉగ్రతను తనయందు భరించుటకు

*క్రీస్తు మన కోసము శాపమై మనలను ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమోచించెను, ఇందును గూర్చి – "మ్రాను మీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు" అని వ్రాయబడియున్నది.*

*గలతీ. 3 : 13–14*

*పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమివలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కనుపరచవలెనని క్రీస్తు యేసు రక్తము నందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలు పరచెను.*

*రోమా. 3 : 25*

*మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను.*

*1 యోహాను. 4 : 10*

**దే**వుడు నీతిమంతుడు కాకపోతే, ఆయన కుమారుడు శ్రమపొంది, మరణించవలసిన ఆవశ్యకత ఉండెడదికాదు. దేవుడు ప్రేమ కలిగి లేకుంటే, తన కుమారుడు శ్రమపొంది మరణించుటకు ఇష్టపడేవాడు కాదు. కాని దేవుడు న్యాయవంతుడు మరియు ప్రేమకలిగినవాడు. అందువలన తన నీతి కోరునది చేయుటకు తన ప్రేమచేత ఇష్టపడుచున్నాడు.

దేవుని ధర్మశాస్త్రము కోరునదేమనగా, " నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను'' (ద్వితి. కా. 6 : 5). కాని మనము ఇతర విషయాలను ఎక్కువగా ప్రేమిస్తున్నాము. దేవునికంటే ఎక్కువగా ఇతర విషయాలకు ప్రాధాన్యతనిచ్చి, వాటిని చేయుటకు పూనుకొనుటయే పాపము. అందువలన, " అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" (రోమా. 3:23). అని బైబిలు గ్రంథము చెబుతుంది. మనము దేనియందు మిక్కిలి సంతోషించుతామో దానినే మహిమపర్చుతాము. అయితే దేవునిని మహిమ పర్చడము లేదు.

అందువలన పాపము చిన్నవిషయముకాదు, ఏలయనగా అది సామాన్యమైన



అధికారమును వ్యతిరేకించుట లేదు. అవమాన పర్చబడ్డ వారి స్థాయిని బట్టి అవమానము యొక్క తీవ్రత పెరుగుతూ ఉంటుంది. ఈ విశ్వాన్ని సృష్టించిన సృష్టికర్త అటువంటి ఘనత, స్తుతి మరియు భక్తిని పొందుటకు యోగ్యుడు. అందువలన ఆయనను ప్రేమించ లేకపోవుట స్వల్పమైన విషయం కాదు గాని, అది బహు ద్రోహము. అది దేవునికి అపకీర్తిని తెచ్చి మనుష్యుని ఆనందమును పోగొట్టును.

దేవుడు న్యాయవంతుడు గనుక, ఈ అపరాధములన్నిటిని విశ్వము అనే కంబళి క్రిందకి నెట్టుటలేదు. అయితే వాటికి వ్యతిరేఖముగా ఒక పరిశుద్ధ ఉగ్రతను కలిగి యున్నాడు. వారు శిక్షించబడుటకు యోగ్యులని ఆయన స్పష్టము చేసెను,"పాపము వలన వచ్చు జీతము మరణము" (రోమా. 6 : 23). "పాపము చేయువాడెవడో వాడే మరణము నొందును" (యెహెజ్కేలు. 18 : 4).

పాపమంతటి మీద శాపము చుట్టుకొని ఉంది. శిక్షించకపోవుట న్యాయ విరుద్ధమే అవుతుంది. దేవుడు తక్కువగా ప్రమాణీకరించబడతాడు. సత్యమునకు బదులు అసత్యము రాజ్యమేలుతుంది. అందువలన, "ధర్మశాస్త్ర గ్రంథమందు వ్రాయబడిన విధులన్నియు చేయుటయందు నిలుకడగా ఉండని ప్రతివాడును శాపగ్రస్తుడు" (గలతీ. 3 : 10, ద్వితి.కా. 27 : 26) అని దేవుడు చెప్పెను.

అయితే పాపభుయిష్టమైన మానవ జాతిని చుట్టుకొనియున్న శాపమును గూర్చి దేవుని ప్రేమ నెమ్మది లేక యున్నది. అది ఎంత పరిశుద్ధమైనదైనప్పటికీ, ఆయన ఉగ్రత చూపించుటకు ఇష్టపడుటలేదు. అందువలన, దేవుడు తన కుమారుని పంపించెను, ఆయన యందు విశ్వాసముంచు ప్రతివారి ఉగ్రతను తాను భరించెను. "క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమోచించెను" (గలతీ. 3 : 13)

రోమాపత్రిక 3 : 26 లో చెప్పబడిన " ఆయనను కరుణాధారముగా బయలుపరచెను" అనే మాటకు అర్థము ఇదే. ఒక ప్రత్యమ్నాయమును దేవుడు ఇచ్చెను. ఈ ప్రత్యమ్నాయమైన యేసుక్రీస్తు, కేవలం ఉగ్రతను రద్దుచేయడము మాత్రమే కాదుగాని, దానిని తనకు మలచుకొని తానే ఉగ్రతను భరించెను. దేవుని ఉగ్రత న్యాయమైనది, అది వెనుకకు తీయబడలేదు కానీ అది నెరవేర్చబడినది.

ఆయన ప్రేమను అలక్ష్యముగానొ లేదా స్వల్పముగానొ తీసుకొనకుందుము. పాపము యొక్క తీవత్రను మరియు మనపై ఉన్న న్యాయబద్ధమైన ఆయన ఉగ్రతను మనము గ్రహించనంతవరకు దేవుని యొక్క ఉత్కృష్టమైన ప్రేమలో నిలచియుండలేము. అయితే, కృపద్వారా మన యొక్క అయోగ్యతను మనము గ్రహించినప్పుడు క్రీస్తు పడిన శ్రమను మరియు ఆయన మరణమును చూడగలిగి ఈ విధముగా చెప్పెదము."మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు (ఉగ్రతను భరించుటకు) తన కుమారుని పంపెను" (1 యోహాను. 4 : 10)